**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

# రేవంత్ రెడ్డి.. తస్మాత్ జాగ్రత్త!!

## కేసీఆర్ అంటే కేవలం మూడుఅక్షరాల పేరుకాదు, అదిఒక "తెలంగాణ సింహనాదం"

**తేదీ:** ఫిబ్రవరి 2, 2026

**గౌరవనీయులైన రేవంత్ రెడ్డి గారు**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మీరు, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సింది పోయి, తెలంగాణ సాధకుడు శ్రీ కెసిఆర్ గారి పట్ల రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న మీ దురహంకార తీరును నిరసిస్తూ ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను.

ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని రాజకీయ దాడులు చేసినా.. **తెలంగాణ సమాజం కేసీఆర్ గారిని ఎప్పుడూ తన గుండెల్లోనే పెట్టుకుంటుంది.** ఎందుకంటే **ఆయన కేవలం ఒక పార్టీకి అధ్యక్షుడు** కాదు.., **ఈ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక అజేయమైన శక్తి.** కేసీఆర్ అంటే ఒక మనిషి కాదు.. ఆయన **తెలంగాణ అస్తిత్వ జ్వాల!** ఆయన్ని ఆర్పాలనుకోవడం నీ వల్ల కాదు సరికదా, ఆ ప్రయత్నంలో నీవు, నీ అహంకారమే భస్మమైపోతుంది.

**రేవంత్ రెడ్డి నీ అణచివేత ఎల్లకాలం సాగదు:** అహంకారంతో, అధికారం చేతిలో ఉంది కదా అని **కేసీఆర్ గారిని రాజకీయంగా అణచివేయాలని చూస్తే..** అది కేవలం ఒక వ్యక్తిపై చేస్తున్న దాడి కాదు, అది **తెలంగాణ ఆత్మగౌరవం** మీద చేస్తున్న దాడి అని ప్రజలు భావిస్తున్నారు. *పాలకుల అహంకారానికి, ప్రజల ఆత్మాభిమానానికి మధ్య జరిగే యుద్ధంలో ఎప్పుడూ ఆత్మాభిమానమే గెలుస్తుంది. ప్రపంచ చరిత్రపాఠాలను ఒక్కసారి తిరగేయండి..* **ఏ పోరాట యోధుడినైనా ఎంత అణగదొక్కాలని చూస్తే, ప్రజల్లో అంతటి సానుభూతి, అంతకు వెయ్యి రెట్లు ప్రజా మద్దతు వెల్లువెత్తుతుంది.**

**రేవంత్ రెడ్డి తన మూర్ఖత్వాన్ని విడనాడి తెలుసుకోవాల్సిన వాస్తవ సత్యం: కేసీఆర్ ఒక రాజకీయనాయకుడు మాత్రమే కాదు, ఆయన 'తెలంగాణ ఎమోషన్'. ఆయన పోరాటపటిమకు, దార్శనికతకు నిలువుటద్దం: తన మేధస్సుతో, త్యాగశీల పోరాటంతో, అచంచలమైన దార్శనికతతో ఆంధ్ర పాలకుల సంకెళ్ళ నుండి తెలంగాణను విముక్తి చేయడమే కాదు. కునారిల్లిన ఈ నేలను "బంగారు తెలంగాణ"గా తీర్చిదిద్దిన అపర భగీరథుడు** ఆయన., ఆ ఉక్కు సంకల్పం, కృషి, సాధించిన ప్రగతి ప్రజల కళ్లముందే ఉన్నాయి.

రేవంత్ రెడ్డి...ఒక్కటి మాత్రం గుర్తుంచుకో!!.. **కేసీఆర్ అంటే కేవలం మూడు అక్షరాల పేరు కాదు..** ఆయన ఒక **"తెలంగాణ సింహనాదం". కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు..** ఆయన కోట్లాది మంది **తెలంగాణ ప్రజల గుండె చప్పుడు!** మీ తప్పుడు.

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

కేసులతో, కేసీఆర్ గారు ఈ గడ్డ విముక్తికోసం చేసిన మడమతిప్పని ప్రజాపోరాటాలను చెరిపివేయలేవు. మీ రాజకీయ కక్షసాధింపులు కేసీఆర్ గారి స్థాయిని ఏమాత్రం తగ్గించలేవు. పైగా వారిపట్ల ప్రజలకున్న గౌరవాన్ని, ప్రేమాభిమానాలను మరింత **పెంచుతాయి. మీరు సూర్యుడిపై ఉమ్మి వేస్తున్నారు** అన్న విషయాన్ని గుర్తించకపోవడం, మీ మూర్ఖత్వం.

"**ప్రజాస్వామ్యంలో అధికారం అనేది శాశ్వతమైన 'ప్రైవేట్ ఎస్టేట్ పట్టా కాదు**; అది ప్రజలు రాసిచ్చిన **'షరతులతో కూడిన కొద్దికాలపు నమ్మకం'** మాత్రమే. **కుర్చీ మీద కూర్చున్నప్పుడు విర్రవీగడం కాదు, ఆ కుర్చీ దిగిపోయాక ప్రజలు నీ మొహం చూసి 'ఛీ' అనకుండా ఉండటమే అసలైన విజయం.** అధికారం అనేది కేవలం **ఐదేళ్ల 'అద్దె ఇల్లు'** మాత్రమే. ఈ రోజు అధికార డాబు, దర్పం, నీ చుట్టూ ఉన్న భజన బృందం, పోలీసులు, రేపు నీ పదవి పోయాక నీ నీడను కూడా తాకరు. అప్పుడు నీతో ఉండేది నువ్వు చేసిన మంచి పనులు మాత్రమే. అధికారాన్ని ప్రజల కష్టాలు తీర్చే వారధిగా వాడాలి తప్ప, **ప్రత్యర్థుల గొంతు కోసే '"కత్తి'" గా వాడితే.. అదే కత్తి నీ మెడకు చుట్టుకుంటుందని మర్చిపోకు.** ప్రజలు నిన్ను ఎన్నుకుంది ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించడానికే తప్ప, ప్రతీకార క్షుద్ర రాజకీయాలు చేయడానికి కాదు.

**చరిత్ర నిన్ను క్షమించదు:** నాయకుడు అంటే నిర్మించేవాడు, అహంకారంతో కళ్ళు మూసుకుపోయి, విచ్చలవిడి అవినీతికి పాల్పడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగపరుస్తు, ప్రత్యర్థులను హింసిస్తే, **చరిత్ర నిన్ను ఒక 'రాజకీయ విలన్' గానే ముద్రవేస్తుంది.** అధికారం ఉన్నప్పుడు **అణచివేతకు పాల్పడే నాయకుడు, అధికారం పోయాక అనామకుడిగా మిగిలిపోతాడు.** గుర్తుంచుకో.. **కాలం ఎప్పుడూ నీ చుట్టే తిరగదు, అది తిరగబడినప్పుడు నీ అహంకారం నిన్ను కాపాడలేదు!!**

**పరిపాలనపై దృష్టి పెట్టండి:** మీ చేతకానితనాన్ని, పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్ గారిపై అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం, తప్పుడు కేసులతో వేధించడం మానుకోండి. చేతనైతే, మంచి పరిపాలన అందించండి. **కేసీఆర్ గారి కంటే అన్నిరంగాలలో మెరుగైన విజయాలు సాధించి చూపండి. విచ్చలవిడి అవినీతిని అరికట్టి, పారదర్శకమైన ప్రజాపాలనను అందించడంపై దృష్టి పెట్టండి.** అంతేకానీ, **వినాశకాలే విపరీత బుద్ధి** అన్నట్లు, **నీ చేతకాని తనానికి, పరిపాలనపై పట్టు సాధించలేని అసమర్థతను** కప్పిపుచ్చుకునేందుకు, **కేసీఆర్ పై దాడి చేస్తామంటే, అసభ్యపదజాలంతో అవమానిస్తానంటే, తప్పుడు కేసులతో వేధిస్తానంటే, మహాభారతంలో శిశుపాలుడి గతే** మీకు, మీ ప్రభుత్వానికి పడుతుంది, **రేవంత్ రెడ్డి.. తస్మత్ జాగ్రత్త!**✊

**ఇట్లు, మీ శ్రేయోభిలాషి ,**

**డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు**